అక్కగారింట్లో
ఎదురైన ఆ అందాల
సిరిమల్లెని అతను
ఎలా సొంతం
చేసుకొన్నాడు?

# పూజాపుష్పం

వెణి
తురుమిల్లి
వెంకటేశ్వర
రావు కథ

“రామాపురం... రామాపురం” కండక్టరు కేకలు వేస్తున్నాడు.

కిటికీ ప్రక్కన కూర్చున్నానేమో... ఆ చల్లగాలికి నేను కూడ చల్లగా సీటుకు జారిగిలపడి కునుకుతీస్తున్న వాడినల్లా కండక్టర్ కేకలకు ఉలిక్కిపడి ఈ లోకంలోకి వచ్చాను.

అప్పటికే బస్సు ఆగి వుంది. కాళ్ల దగ్గరున్న 'బ్రీఫ్ కేస్'ను చేతిలోనికి తీసుకుని కీకారణ్యం లాంటి జనాన్ని జరుపుకుంటూ గబగబా బస్సు దిగాను.

నాతోబాటు ఇంకొందరు ప్రయాణీకులు కూడ దిగడంతో ఎర్ర దుమ్మును లేపుకుంటూ ఎర్రబస్సు వెళ్లిపోయింది.

చేతి గడియారం 'హైమెక్స్' వంక చూసాను. మూడు గంటలని సూచిస్తుంది.

ఎండ ప్రభావం అంతగా లేదు.

అదో రకం పరిమళంతో కూడిన పైరుగాలికి నా మేను పులకించి హాయి గొలిపినట్లనిపించింది.

ప్రకృతి ఆరాధనంటే నాకు చాలా ఇష్టం. పచ్చని తివాచి పరిచినట్లున్న పంట పొలాల్ని చూడగానే నా మనస్సు సంతోషంతో నిండిపోయింది.

పచ్చటి పొలాల్ని, పొలంగట్ల మీద అక్కడక్కడా ఏపుగా పెరిగిన చెట్లని చూస్తుంటే ప్రకృతిని మించిన గొప్ప అందం వేరేదీ లేదనిపించింది.

సృష్టి చాలా అందమైంది.

అయితే దీన్ని సృష్టించిన వాడెవడు? భగవంతుడా? లేక కష్టించి పనిచేసే రైతా?




ఖచ్చితంగా కష్టించి పనిచేసే రైతే? రైతన్నలు కష్టించి సాగుచేయకపోతే ఈ అందమైన ఈ పచ్చదనం ఎక్కడొస్తుంది. అయితే రైతన్న కష్టించి పనిచేస్తేనే పచ్చదనం

వస్తుందనడం సబబు కాదేమో? అలా అనుకుంటే... అందమైన అడవుల్ని ఏ రైతన్న పెంచాడు? భగవంతుడు కాదా? ఏమో? ఏది ఏమైనా రైతన్నలన్నవాళ్లు

కష్టపడి పండించకపోతే పట్నాలలో ఉన్న మాలాంటి ప్రజలకు తిండెక్కడ దొరుకుతుంది? దొరకదుగాక దొరకదు. అందరికి అన్నదానం చేసే రైతన్న ఆక్రందనల్ని మాత్రం పట్టణాల్లో ఉన్న ఏ ఒక్కరూ పట్టించుకోరు.

అంతేకాదు... పల్లెల్లో ఉన్న రైతుల్ని అమాయకంగా జమకట్టి అదోలా చూస్తారు. ఏంటో విచిత్రం అనుకున్నాను. ఇలా ఆలోచిస్తూ... రబ్బీను రోడ్డుమీద నడచుకుంటూ పెదబట్టె దగ్గరకు చేరాను. నిండు యవ్వనంలో ఉన్న కన్నెపిల్లలా పరవళ్ల త్రొక్కుతూ ప్రవహిస్తుంది కృష్ణవేణమ్మ.

కృష్ణా నది నుండి చీలిన పాయలలో ఇది ఒకటి.

ఆవలి ఒడ్డుకు చేరాలంటే బల్లకట్ట నడుపుకుంటూ వెళ్లాలి. నాకు నడపడం రాదు. ఆ టైములో అక్కడెవరూ లేరు. ఎవరైనా వస్తారేమోనని అటూ, ఇటూ దిక్కులు చూస్తున్నాను.

నా అవస్థను గ్రహించినట్లున్నాడు— కొంచెం దూరంలో మర్రిచెట్టు క్రింద చుట్ట తాగుతున్న పెద్దాయన, నా దగ్గరకు వచ్చి 'రా బాబు నేను తీసుకెళ్తాను' అన్నాడు.

కృతజ్ఞతా భావంతో అతనివైపు చిరునవ్వుతో చూస్తూ... ఆ వెనుకే నేను కూడా బల్లకట్ట ఎక్కి బ్రీఫ్‌కేస్ క్రిందపెట్టి నుంచున్నాను.

పెద్దాయన వెదురుబొంగు చేతిలోనికి తీసుకుని— నీటిని చీలుస్తూ బల్లకట్టను ముందుకు పోనిస్తున్నాడు. చిన్నిచిన్ని అలలు దోబూచులాడుకుంటున్నట్లు ఒడ్డును ముద్దాడి వెనక్కి సాగిపోతున్నాయి.

బట్టె మధ్యకి రాగానే నరాలు జివ్వుమన్నాయి. కాశ్మీరులోయల్లో ఉన్నంత గిలి కలిగింది నాకు. అయిదు నిమిషాలు ప్రయాణం తరువాత ఒడ్డుకు చేరాము. గట్టుమీదకు రాబోతూ పెద్దాయన చేతిలో అయిదు రూపాయలు నోటు పెట్టబోయాను. ససేమిర ఒప్పుకోలేదు. బలవంతాన 'ప్రేమ'తో ఇచ్చాను.

ధనుర్మాసం— సంక్రాంతి నెల కావడంతో— ఇళ్లల్లో మట్టితో మెత్తుకునేవాళ్లు, పేడతో ఇల్లు అలికేవాళ్లు, సున్నాలు కొట్టుకునేవాళ్లు క్షణం పాటు నన్ను చూసి తరువాత తమ పనిలో నిమగ్నమవుతున్నారు.

ఇద్దరు ముగ్గురు అమ్మలక్కలున్న చోట — చూసి మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. పల్లెల్లో ఇవి సహజం అనుకుని ముందుకు సాగిపోతున్నాను.

మా అక్కయ్య ఇంటి దగ్గరకు రాగానే గేటు తీసుకుని లోపలికి అడుగుపెట్టి పరిసరాలన్ని ఒక్కసారి కళ్లతో కలియచూసాను.

చుట్టూ ప్రహరీగోడ.

మధ్యలో జమ్ము ఆకుతో మందంగా కప్పిన దిట్టమైన ఇల్లు.

చుట్టూరా రకరకాల పూల మొక్కలు.

ఈశాన్యంలో ఒక వేపచెట్టు ఉంది. దానికి పూజలు చేస్తున్నట్లున్నారు. పసుపు, కుంకం రాసి వుంది.

కొంచెం అవతలగా ఉసిరి, జామ

ఇంకేవో చెట్లున్నాయి.

చూసేవాళ్లకు ఒక ఆ(శమంలోలా కనిపి స్తుంది. మా అక్కయ్య అభిరుచిని మనసు లోనే మెచ్చుకున్నాను. ఇల్లు చూసి ఇల్లాలును చూడమంది మా అక్కలాంటి వారిని చూసే అనుకున్నాను.

తలుపులు తీసే వున్నాయి. అక్క ఉందిలే అనుకుని నడుచుకుంటూ గుమ్మం దగ్గరకు వచ్చి 'అక్కా' అని పిలిచాను. కానీ ఆ పిలుపుని అలాగే గుటకవేసి మింగేశాను. ఎదురుగా ముద్దబంతి పువ్వులాంటి ముద్దుగు మ్మ. స్టూలు మీద స్టూలు వేసుకుని అటువైపు తిరిగి 'పాదుట్టు' దులుపుతుంది.

నా కళ్లు నా (ప్రమేయం లేకుండానే ఆమెను ఆశ్చర్యంగా చూస్తుండిపోయాయి.

నన్నామె గమనించినట్టు లేదు.

నాకు తెలిసి అక్కకున్న ఇద్దరు పిల్లలు రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉంటున్నారు. మరి ఎవరీమె?


ఆ సమయంలో సర్వం మరచిపోయాను . నఖశిఖ పర్యంతం ఆమెనే పై నుండి కిందకు చూడసాగాను.

అప్పటికి ఎన్నిసార్లు గుటకలు మింగానో, ఆరిన అధరాలను ఎన్నిసార్లు తడుపుకున్నానో !

జడముందుకు వేసుకుంది కాబోలు భుజరెక్కలు ముత్యపు చిప్పల్లా కదుల్తున్నా యి. వీపుమీద వీనెక్ మెడ జాకెట్టు బెత్తుడు మాత్రమే వుంది. తెల్లని కాన్వాస్ మీద నల్లని చారలా మాత్రమే కనిపిస్తుంది గాని జాకెట్‌లా లేదు. జాకెట్ చివర నుండి జఘన భాగం వరకు పెరుగుపైన మీగడలా పూరిస్తూంది.

మధ్యలో— లోతైన సన్ననిపాయ.

పైన దులుపుతుంటే ఆమె శరవై నాలుగు నడుము ఒయ్యారంగా ఒంపులు తిరుగుతుంది. అక్కడక్కడా మంచి ముత్యా ల్లా స్వేద బిందువులు. ఇంకొంచెం కిందకొ స్తే లంగా— ఓణికి పైకి మడిచి బొడ్లో



దోపుకుంది కాబోలు— మోకాళ్ల దిగువు నుండి పాదాల వరకు నగ్నంగా వున్న తెల్లని కాళ్లు అరటి బోదెలవి గుర్తుకు తెస్తున్నాయి.

నన్ను నేను నిగ్రహించుకోవడానికి క్షణ కాలం కళ్లుమూసుకుని, ఆరిన అధరాలను మరియొకసారి తడిచేసి—

"ఏమండీ..." అని పిలిచాను.

తల త్రిప్పి చూడబోతున్న సమయంలో — సూరిలో నుండి పిచ్చుక పిల్లల గూడు ఒకటి ఆమె మీద పడి, కంగారుగా అటూ-ఇటూ కదలటంతో స్టూలు బాలెన్స్ తప్పి ఆమె పడబోయింది.

చేతిలో వున్న బ్రీఫ్‌కేస్‌ను అలాగే వదిలివేసి అమాంతం ముందుకురికి ఆ ముద్దుగుమ్మను నా బాహువుల్లో బంధించాను.

ఆమె బరువుకు తాళలేక వెల్లకిలా పడిపోయాను. ఆమె నా మీద ఉంది. దిగ్భ్రాంతిగా కళ్లు పెద్దవి చేసి అలాగే చూస్తుండిపోయింది. నిమిషంపాటు ఇద్దరికి అయోమయ పరిస్థితి. ఇప్పుడామె మొఖం మరింత చేరువలో ఉంది.

నిజం చెప్పొద్దూ! తాజా జాంపండులా ఉంది. ఎక్కడ కొరికితే గాట్లు పడతాయోనని పరిహసించాను.

కనురెప్పలు కిందకు వాల్చి క్రిందవైపు దృష్టి సారించాను.

ఆమె గుండెలు గడ్డంమీద ఉన్నాయి.

స్త్రీ స్పర్శ అనుభవించటం తొలిసారేమో! ఎంతో రిలీఫ్‌గా ఉన్నట్లనిపించింది.

నా ఎడం చెయ్యి ఆమె నడుం ఒంపులోని మడత మీద ఉంది. మరింకో చెయ్యి, అంతే... క్షణకాలం గుండె ఆగినట్లనిపించింది. ఒంట్లో రక్త ప్రసరణ పెరిగింది. శరీరం వేడెక్కి సన్నగా కంపించడం— మొదలెట్టింది. అక్కడ ఏ ఆచ్ఛాదనా లేదని స్పష్టంగా తెలుస్తుంది. మనసులో ఆ భావం మెదిలినా సభ్యత కాదని సంభాళించుకున్నాను.

ఆమెను ఈ లోకంలోకి రప్పించడానికి వేళ్లను దగ్గరగా జరిపి సుతిమెత్తగా స్పృశించాను. అప్పుడెలాగుందంటే! జున్ను ముక్కను చేతిలోకి తీసుకుని వ్రేళ్లతో నొక్కితే ఎంత మెత్తగా వుంటుందో... అంతకన్నా మృదువుగా వ్రేళ్లు ఆమె శరీరంలోకి చొచ్చుకుపోయాయి.

గభాల్న నాపై నుండి లేచి బొడ్లో దోపుకున్న లంగా, ఓణీని క్రిందకు వదిలింది.

"ఎవరు.. ఎవరు మీరు" జీరబోయిన కంఠంతో కంగారు కంగారుగా అడిగింది.

నవ్వుతూ లేచి నిల్చున్నాను.

"నేను ఎల్.ఐ.సి. ఏజెంట్‌ని సీతామహాలక్ష్మిగారు పాలసీ ఒకటి కడతానన్నారు", ఆమె ఎవరో తెలియనట్లుగా నెమ్మదిగా చెప్పాను.

"ఆమె లేరు. పొలంలో కుప్ప నూర్పిస్తున్నారు. ప్రొద్దుగూకినాక వస్తారు", తలొంచుకుని నెమ్మదిగా చెప్పింది.

ఇంతకు ముందు జరిగిన అనుభవం— అనుభవంలోకి వచ్చినట్లుంది. అందుకే ఆ సిగ్గు అనుకున్నాను. ఇద్దరిమధ్యా కొన్ని క్షణాలు మౌనం. వెళ్లి తరువాత రమ్మంటుందేమోనని భయం. నిజం చెబితే బావుండే

దనిపించింది. నా అనుమానాన్ని అడ్డంగా కోసేస్తూ అంది—

"రండి పెరట్లో మంచం ఉంది. ఆవిడ వచ్చేదాక కూర్చుందురుగాని" అంది.

నాకు చెప్పలేనంత సంతోషం కలిగింది. క్రిందపడిన 'బ్రీఫ్'ను ఆమె చేతికందించాను. ఆమె ఇచ్చిన మంచినీళ్లు తాగి పెరట్లోకి నడచి మంచం మీద వాలిపోయాను.

ఎదురుగా బంతిపువ్వులోని మకరందం కోసం పాట్లు పడుతున్న తుమ్మెదను చూసి మనస్సులో నవ్వుకుని బడలికగా కళ్లు మూసుకున్నాను.

"టీ తీసుకోండి" అన్న పిలుపుకు కళ్ళిప్పి చూస్తూ లేచి కూర్చుని ఆమెనే చూస్తుండిపోయాను. ఓణీలో సంపెంగ పూల మాలలా వుంది.

ఆమె ఒంపు—సొంపులు నన్ను పిచ్చివాడ్ని చేసేశాయి.

టీ కప్పు అందుకోబోయి అప్రయత్నంగానే ఆమె చెయ్యి పట్టుకున్నాను.

ఆమె అభ్యంతరం చెప్పలేదు.

సిగ్గుగా తలొంచుకుంది. చేతిలోనున్న 'టీ' కప్పునందుకుని క్రిందపెట్టి, ఆమెను దగ్గరగా తీసుకుని, నా ప్రక్కన కూర్చోపెట్టుకున్నాను.

ఆగలేనట్టుగా అమాంతం ఆమెను కౌగిలించుకుని, ముఖంమీద, గుండెల మీద, ముద్దులు పెట్టేశాను. ఆమె అభ్యంతరం చెప్పటం లేదు. నన్ను తన్మయత్వంగా హత్తుకుని మెత్తగా ఒదిగిపోతుంది కోరికతో సలసలా కాగిపోతూ...

"శ్రీనూ.. శ్రీనూ.." ఎవరో పిలుస్తున్నట్లు ఎక్కడో వినిపించడంతో మత్తుగా కళ్లు విప్పి చూసాను.

ఎదురుగా అక్కయ్య నవ్వుతూ నిల్చుంది.

కళ్లు నలుపుకుంటూ లేవబోయాను.

"త్వరగాలే.. స్నానం చేద్దువుగాని" అంటూ లోపలికెళ్లిపోయింది.

ఆమెను తలుచుకున్నతియ్యటిఅనుభవం



## చిట్కా

"నేను ఆరోగ్యంగా వుండాలి అంటే ఏం చేయాలి డాక్టర్!"

"నా దగ్గరికి రావడం మానెయ్యాలోయ్" చెప్పి తక్కున నాలిక్కరుచుకున్నాడు డాక్టర్.

– గీతా శ్రీనివాస్
(గండిపాలెం)

చెదిరిపోయింది. ఒక్కసారి నన్ను నేను చూసుకున్నాను. తలకింద ఉండవలసిన దిండు నలిగిపోయి క్రిందపడి ఉంది. ఎందుకో సిగ్గుగా అనిపించింది నాకు. మసక మసకగా చీకటి చిక్కబడుతుంది. గభాల్న లేచి బాత్‌రూమ్‌లో దూరిపోయాను.

భోజనాలు ముగించుకున్న తరువాత— ఆరుబయట కుర్చీలు వేసుకుని కూర్చున్నాము. నేనెవరో మా అక్క చెప్పినట్లుంది. తప్పించుకుని తిరుగుతుంది ఆమె. మా అక్క కట్టవలసిన పాలసీ గురించి మాట్లాడుకున్న తరువాత ఆమె గురించి అడిగాను.

"అక్కా మనింట్లో ఉంటుంది ఎవరా అమ్మాయి?"

అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న అక్క వదనంలోని మార్పుని స్పష్టంగానే గమనించాను. నాలో ఏదో తెలియని అనుమానం కలిగింది.

"మా పెద్దక్క కూతురు శ్రీనుబాబు, చిన్నప్పుడు నువ్వు చూసావు. పెళ్లయింది కానీ... సంవత్సరం తిరక్కుండానే భర్త పోయాడు. వరి పొలంలో ఎరువు చల్లిస్తుంటే పాము కాటేసింది బాబు" జీరబోయిన కంఠంతో నెమ్మదిగా చెప్పింది.

నా ప్రక్కన అణుబాంబు పడినంతగా అదిరిపడ్డాను. దిగ్భ్రాంతిగా, నిర్వేదంగా, నోరెళ్లబెట్టి చూస్తుండిపోయాను. నేను ఆ షాక్ నుండి తేరుకోవడానికి ఐదు నిమిషాలు పట్టింది.

"నిర్మలా.... గ్లాసుతో కొంచెం మంచినీళ్ల పట్టామ్మా" పిలిచింది అక్క.

ఆ విషయం అంతకన్నా పొడిగించడం అక్కకి ఇష్టం లేదేమో అనుకున్నాను.

మంచినీళ్లు తీసుకొచ్చి అక్కకిస్తుంటే ఆమెను చూసాను. ఆమె మా మాటలు విన్నట్లుంది. ఆమె కనులు కన్నీళ్లతో నిండిపోయాయి. నుదుటనుండవలసిన బొట్టు లేదు. అప్రయత్నంగానే నా కళ్లల్లో కన్నీళ్లు గిర్రున తిరిగాయి. నేనేమీ మాట్లాడకుండా లేచి గదిలోకెళ్లి పడుకున్నాను.

అంతకు ముందు జరిగిన అల్లరంతా చేదుగా అనిపించింది. పడుకున్నానన్నమాటే గాని నిద్ర రావడం లేదు. ఆమె గురించిన ఆలోచనలే తేనెటీగల్లా తిరుగుతున్నాయి.

అంతో చిన్న వయసులోనే ఆమె జీవితం మోడుబారిపోవాలా! ఒకవేళ పెళ్లి చేసినా, ఏ రెండో పెళ్లివాడ్నో, పిల్లలున్న వాడ్నో చేస్తారు గాని, మనసున్న మొదటివాడు రాడుగా!

సుఖాలు—సంతోషాలు, కలలు—కోరికలు అంత చిన్న వయస్సులోనే అంతమయిపోవాలా! అంతకు ముందు పూజా పుష్పంకాని— ఇప్పుడు పూజకు పనికిరానిపువ్వు. ఆ పువ్వును పూజించగల ప్రేమ పూజారి కావాలి. ఆ పూజారిని నేనే అయితే... అంతటి ధైర్యం నాలో ఉందా!

ఎందుకో ఆ మాట అనుకోగానే ఒళ్లు జలదరించింది. ఆమె అంటే ఇష్టమే కానీ... ఆకు అంచున ఊగిసలాడే నీటి చుక్కలాంటి సందేహం. నాకు ఊహ తెలియకముందే తండ్రి చనిపోయాడు. అన్నీ 'అమ్మే' అయి పెంచింది. ఈ విషయం చెబితే నా మాట కాదనదు. పైగా సంతోషిస్తుంది కూడ. విధి వక్రించి అలా జరిగింది కానీ లేకపోతే

ఆమెకే కుందనపు బొమ్మ. అందమైన, అమాయకమైన ఆమె ముఖం నా ముందు మెదిలింది.

ఎస్... అవును నేనే ఆ ప్రేమ పూజారినై ఆమెను పెళ్లి పీటల వరకు నడిపిస్తాను. మళ్లీ ఆమె జీవితంలో వెన్నెల వసంతం కురిపించాలి. ఆ మాటలు నా మనస్సుకు తృప్తిగా అనిపించాయి. ఈ విషయం గురించి అక్కతో రేపు మాట్లాడా లనుకుని— కళ్లు మూసుకుని హాయిగా నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయాను.

* * *

ఉదయం టిఫిన్ చేసేటప్పుడు అక్క పొలం విషయాలు మాట్లాడసాగింది.

కాఫీ తాగుతూ నిర్మల గురించి అడిగాను.

"అక్కా నిర్మలకి నేనంటే ఇష్టమేనేమో ! కనుక్కో?"

కాఫీ కప్పు క్రిందపెట్టబోతూ చివ్వున తలెత్తి చూసింది.

అప్పుడు మా వెనుక పెద్ద చప్పుడవటంతో వెనక్కి తిరిగి చూసాము.

ఆమె చేతిలో వంటసామాన్లు ఒక్కసారిగా క్రిందపడ్డాయి.

నా పెదవులపై అప్రయత్నంగానే నవ్వు ఏర్పడింది. నాకు తెలుసు నేనడిగిన మాట ఎంత షాక్‌ను కలగజేస్తుందో. అక్క తేరుకుని అడిగింది.

"శ్రీనూ... నువ్వంటున్నది" నమ్మలేనట్టుగా అడిగింది.

"అక్కా నీకు తెలుసు అమ్మ నా మాట కాదనదని, నిర్మలను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మీకు ఇష్టమైతే..."

"అంతకన్నా అదృష్టమేముంది బాబు! అసలీ మాట ఊహించనిది. కలలో కూడా అనుకోలేదు. నిజంగా నువ్వు..."

"అంతంత పెద్ద మాటలు వద్దులే అక్కా! నేను ఇంటికి వెళ్లి అమ్మను పంపిస్తాను, మీరే అన్నీ మాట్లాడుకోండి" అంటూ లేచి పెరట్లోకి నడిచి పద

## నో ప్రోబ్లమ్



ఈ దేశంలో... ఎవరైనా పెళ్లికొడుకు పొడుగ్గా ఉండి, అతడి పక్కన పెళ్లికూతురు పొట్టిగా ఉంటే వారిని అమితాబ్, జయబాధురిలతో పోలుస్తారు! దానికి కారణం ఆరు అడుగుల రెండు అంగుళాల అమితాబ్ అయిదడుగుల జయబాధుర్ని చేసికోవటమే! ఈ విషయం గురించి ఈ మధ్యనే ఓ జర్నలిస్టు జయబాధుర్ని అడిగినపుడు 'పొడుగు—పొట్టి మాకేమీ ఇబ్బందిగా లేదు— బయటివారే ఈ విషయంలో ఎప్పుడూ బాధపడ్తూ ఉంటారు—" అంటూ గట్టిగా నవ్వేసిందట!

— జూపిటర్

క్కుర్చీలో కూర్చున్నాను.

అక్క కళ్లల్లో ఆనందం తొణికిసలాడింది. కొద్దిసేపటి తరువాత— పక్కింటి వాళ్లదగ్గర ఆ రోజు పేపరు తీసుకొచ్చి నా చేతికిచ్చిందక్క. నేను పేపరు చదువుకుంటుండగా— నా కాళ్లకు చల్లగా తగలడంతో పేపరు మడచి ఎదురుగా చూసాను. నిర్మల నా పాదాల మీద చేతులుంచింది. ఆమె కళ్లమండి కారే కన్నీటి బొట్లు చుక్కలు చుక్కలుగా పాదాలను తాకుతున్నాయి.

వాలోని చిలిపి శ్రీను ఏమయిపోయాడో అప్రయత్నంగానే ఆమె తలను నిమిరాను. మెమ్మదిగా తలెత్తి చూస్తూ అంది.

''నేను ఎంతో అదృష్టవంతురాల్ని'' ఆమె గొంతులోంచి వెలువడిన మాటే ఓ పూజా పుష్పం. కంపించిన స్వరంలో మధువులు తొణికిసలాడాయి వెలిగే కళ్లల్లో హారతులు.

గర్వంగా నా ఛాతి పొంగింది.

ఆమె కళ్లల్లోని కన్నీళ్లను చేత్తో తుడిచాను. ఆమె క్రిందే కూర్చుండి— నా మోకాళ్ల మీద తలను ఆనించి హాయిగా కళ్లు మూసుకుంది. నాకైతే సంతోషంతో కళ్లల్లో నీళ్లొచ్చాయి. రిలీఫ్‌గా పడక్కుర్చీలో వెనక్కివాలి కళ్లు మూసుకోబోతున్న సమయంలో చెట్ల చాటునుండి తొంగిచూస్తున్న సూర్య కిరణం ఒకటి ఆమె ముక్కు పుడక మీద తళుక్కున మెరిసింది.

ఆ మెరుపులో ఏదో వింత కాంతి— కొత్త జీవితానికి నాందిలా!

★



డిజైన్:తుమ్మల లక్ష్మీనేతాజీ(హైదాబాద్)